దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



పార్కు ప్రారంభోత్సవంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్, డిప్యూటీ మేయర్

విజయనగరం: నగరంలో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని రెండో డివిజన్ పూల్‌బాగ్ ప్రాంతంలో రూ. 8.50 లక్షలతో అభివృద్ధి చేసిన హాజీ అలీనగర్ పార్కును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, హాజీ అలీనగర్ ప్రాంత వాసులకు ఇచ్చిన మాట ప్రకారం పార్కును అభివృద్ధి చేయడంతో పాటు వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు షెడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే స్థానికులకు ఉపయుక్తంగా ఉండేందుకు పార్కు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత పాలకులు నగర అభివృద్ధిని పట్టించుకోలేదని, వైఎస్సార్‌సీపీ హయాంలో అభివృద్ధి శరవేగంగా సాగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయాయాదవ్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎస్వీవీ రాజేష్, స్థానిక కార్పొరేటర్ బండారు ఆనందరావు, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, కార్పొరేటర్లు గుజ్జల నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడికి శుభాకాంక్షలు



నెల్లిమర్ల రూరల్: చనమల్లుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

నెల్లిమర్ల రూరల్: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన చనమల్లు వెంకటరమణకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పట్టణంలోని ఆయన నివాసంలో వెంకటరమణను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గేదెల రామ చిరంజీవి, నాయకులు తర్లాడ దుర్గారావు, మహంతి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పాడకు అభినందనలు

భోగాపురం: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌గా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఉప్పాడ సూర్యనారాయణరెడ్డిని మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, నాయకులు ఉప్పాడపేట పార్టీ కార్యాలయంలో ఆదివారం అభినందించారు.



భోగాపురం: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌కు అభినందనలు తెలియజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పట్నా తాతయ్యలు, సచివాలయ కన్వీనర్లు చల్ల నర్సింగ్, పూసర్ల వెంకటరమణ, ఉప్పాడ సన్యాసిరావు, సత్యనారాయణ, వాకాడ రమణ, నందిక అప్పలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

విజయనగరం: విశ్వకర్మ జయంతి ఉత్సవాలు నగరంలో ఆదివారం ఘనంగా జరిగాయి. సంప్రదాయరీతిలో విశ్వకర్మ విగ్రహాలను నెలకొల్పారు. స్థానిక రామారాయుడు రోడ్‌లో నిర్వహించిన విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నాలుగో డివిజన్‌లో బధిర పాఠశాల ప్రాంతంలో నెలకొల్పిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ, విశ్వకర్మ జయంతిని అధికారిక పండగగా నిర్ణయిస్తూ ప్రభుత్వం జీఓ 24 విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనాప్రసాద్, ముక్కామల శ్రీనివాసరావు, వరాహాచారి, పెదగాడ ప్రసాదు, కొండపల్లి అప్పారావు, బంగారు దేవుడు, ఎ.రవి, మానేపల్లి భవాని, కె. పద్మ, తదితరులు పాల్గొన్నారు.



పూసపాటిరేగ: విశ్వకర్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



విశ్వకర్మను దర్శించుకుంటున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత..

పూసపాటిరేగ: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని పాత జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన విశ్వకర్మ జయంతిలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహంతి శ్రీనివాసరావు, మహంతి లక్ష్మణరావు, టొంపల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



యాగశాలలో హోమాలు చేస్తున్న దృశ్యం

నెల్లిమర్ల రూరల్: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీసీతారామస్వామి దేవస్థానంలో శ్రీవారి(శ్రీవేంకటేశ్వరస్వామి) బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ చేశారు. ఆశీర్వచన మండపంలో అర్చకులు విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, అజస్ర దీపారాధన, దీక్షాధారణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి, అనంతరం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. ఈవో కిశోర్‌కుమార్ అర్చకులకు దీక్షావస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో అర్చకులు సాయిరామాచార్యులు, నరిసింహాచార్యులు, కిరణ్‌కుమార్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థంలో ప్రత్యేక హోమాలు..

నెల్లిమర్ల రూరల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీసీతారామస్వామి దేవస్థానంలో ప్రత్యేక హోమాలు, పూజలు ఆదివారం నిర్వహించారు. స్వామికి ప్రాతఃకాలార్చన, బాలభోగం నిర్వహించినానంతరం లోక కల్యాణార్థం యాగశాలలో సుందరకాండ హవనం, ఆదిత్య హృదయ హవనం, సుదర్శన అష్టక హ వనం తదితర హో మాలు చేపట్టారు. అనంతరం స్వామి వెండి మండపం వ ద్ద సీతారాముల ని త్య కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా చేశారు. అర్చకులు సాయిరామాచార్యులు, నరిసింహాచార్యులు పాల్గొన్నారు.



శ్రీవారి బ్రహోత్సవాలకు అంకురార్పణ చేస్తున్న అర్చకులు

లిఖిత్‌కు ఎమ్మెల్యే చేయూత

డెంకాడ: ఆంధ్రప్రదేశ్ బధిరుల క్రికెట్ అసోసియేషన్ 7వ టి-20 క్రికెట్ చాంపియన్‌షిప్‌కు జిల్లా నుంచి ఎంపికైన భోగాపురం మండలం సుందరపేట గ్రామానికి చెందిన కట్టిరిశెట్టి లిఖిత్‌కు నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చేయూత అందించారు. మోపాడలోని తన స్వగృహంలో ఆదివారం లిఖిత్‌కు క్రికెట్ కిట్‌తో పాటు రూ.10 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుందర హరీష్, పడాల శ్రీను, గోపి, సుందర వెంకటన్న, ఎంపీటీసీ సభ్యుడు బంగార్రాజు, తదితరులు పాల్గొన్నారు.



లిఖిత్‌కు క్రికెట్ కిట్, నగదు అందిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

వైఎస్సార్ బీమా అందజేత..

భోగాపురం మండలంలోని కొయ్యపేట గ్రామానికి చెందిన బాకి సూరమ్మకు రూ.5 లక్షల వైఎస్సార్ బీమా మంజూరుపత్రాన్ని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అందజేశారు. బాకి సూరమ్మ భర్త ప్రమదవశాత్తూ మరణించారు. దీంతో వైఎస్సార్ బీమా మంజూరైంది.

పవన్ నోరు అదుపులో పెట్టుకో...

నెల్లిమర్ల రూరల్: జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడేటప్పుడు తన నోటిని అదుపులో పెట్టుకోవాలని ఏపీ టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని సీతారామునిపేటలో ఆదివారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి రెండు చోట్లా చిత్తుగా ఓడిపోయినా పవన్‌కల్యాణ్‌కు సిగ్గు రాలేదన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా అదే జరుగుతుందని జోష్యం చెప్పారు.



మాట్లాడుతున్న రేగాన శ్రీనివాసరావు

మహాసభలను విజయవంతం చేయండి..

నెల్లిమర్ల: సాగు భూములపై హక్కులు, ఉపాధి కల్పన కోసం ఈ నెల 25, 26, 27 తేదీలలో బాపట్ల పట్టణంలోని జరగనున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘ 22వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి పురం అప్పారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక స్మారకభవనంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు తాలాడ సన్నిబాబు, మొయిద పాపారావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

రక్తదానానికి యువత ముందుకు రావాలి

విజయనగరం: యువత రక్తదానానికి ముందుకు రావాలని రోటరీ క్లబ్ పూర్వపు అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అంచాలియా పిలుపునిచ్చారు. పట్టణంలోని కొత్తగ్రహారంలో గల రోటరీ సామాజిక భవనంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని ప్రవీణ్ కుమార్ అంచాలియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్లడ్‌బ్యాంక్‌లో రక్తం కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధి డాక్టర్ డి. రాధికారాణి, ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.


రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నిర్వాహకులు

ప్రత్యేక సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలి

- ఏపీజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్

విజయనగరం పూల్‌బాగ్: ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతన పెంపుతో పాటు ప్రత్యేక సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలని ఏపీజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న రెవెన్యూ భవనంలో జిల్లా స్థాయి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్యల సాధనకు ఉద్యోగులు కలిసికట్టుగా పోరాడాలన్నారు. అక్టోబర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ చైర్మన్ భానుమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శ్రీను, జిల్లా ఏపీజేఏసీ ఉపాధ్యక్షుడు గోవింద్, జేఏసీ రాష్ట్ర కోశాధికారి గురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ


బాలాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ


విగ్రహాలు పంపిణీ చేస్తున్న జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్

విజయనగరం: పట్టణంలో వినాయక చవితి వేడుకలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే ఆదివారం పలు స్వచ్ఛంద సంస్థలు మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. శ్రీ షిర్డీ సాయిబాబా సేవాసమాజం ఆధ్వర్యంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కరణం జనార్ధనరావు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. అలాగే భూమి డెవలపర్స్ సమక్షంలో రింగురోడ్డులో మట్టి గణపతులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సతీష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు. చిన్నశ్రీను సోల్జర్స్, వాకర్స్ క్లబ్, ఆర్య వైశ్య సంఘం, కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్రహాలు పంపిణీ చేశారు.

క్రీడాకారులకు టీ షర్ట్‌ల పంపిణీ


క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న ఈశ్వర్ కౌశిక్

విజయనగరం: పోటీ ప్రపంచంలో యువత చదువుతో పాటు క్రీడల్లో పరిణితి కనిపించాల్సిన అవసరం ఉందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఈశ్వర్ కౌశిక్ అన్నారు. వివిధ క్రీడాంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న పలువురు క్రీడాకారులకు ఆదివారం క్రీడాదుస్తులు అందజేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో మరింత ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తి ప్రతిష్ఠలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో చాటి చెప్పాలని ఆకాంక్షించారు.